# హాస్యౌషధం

రంగధామ్



స్తా

ఇండీ
వాలు?
మేద
నై పు
అప్పి
లేరా ?'
తీసుకు
ఎక్కి
పిల్ల తోను
అనిపిస్తుంది.
ఎప్పుడో
అది తో
తరకూ

రవైరుధ్యాలతో సృష్టిచేస్తేనేకాని, జీవితం సుఖదుఃఖాల
తం కాదని విధాతతలంపులయి ఉంటుంది. జానకినంసారమే
దుకు నిదర్శనం.

ఖరం గారియింటిముందు సాయంకాలం
ుగు గంటలప్పుడు జట్కాబండి ఆగింది.
ంచి పాతికేళ్ళ స్త్రీ, ఆరేళ్ళ పిల్లవాడూ,
అమ్మాయీ దిగారు. ఆయనిది పెద్ద
ుందరగేటూ, లోపల త్రోవకి రెండు
పూలచెట్లూ, మెట్లూ వరండాహాలూ
ోంచి ఖాళీగా కన్పిస్తున్నాయి.
ిరించి దిగిన జానకికి "ఇంట్లో ఎవరూ
ించింది. జట్కావాణ్ణి పెట్టే,బెడ్డింగూ
ి ఆడపిల్ల నెత్తుకుని గేటు తెరచుకొని
,కన్పిస్తారేమోనన్న ఆశతో చూస్తూ
మెట్లెక్కి హాలులోకివెళ్ళి 'అమ్మా!'
లోపల్నించి ఆయింటి నౌకరువచ్చి జాన
ాడు. "అమ్మగారూ! మీరా!
రు? పెద్దమ్మగార్ని పిలుస్తానుండండి"
వెళ్ళాడు. జానకి పిల్లను దించింది.
ండెలు కొంతస్థాయిన పడ్డాయి. అంత
మెకు ప్రపంచమంతా శూన్యంగానూ,
దుకొనటానికిచోటు లేనట్లుగా కన్పించింది
కు ఎవరూ సానుభూతి చూపించ
ించింది.

ా అప్పుడే ఇంట్లోకి పరిగెత్తి వెళ్ళి,
'అమ్మమ్మా' అంటూ ఒక పడి వయస్సు దాటి
నామెను పెరోక రెక్కా పట్టుకుని తీసుకు వస్తు
న్నారు. జానకి కూడా లోపలికి వెళ్ళిపోయేదే—
కాని జట్కావాడు పెట్టే బెడ్డింగూ హాలులో
పెట్టేసి "అమ్మా! నన్ను తొందరగా పంపివెయ్యండి"
అని హెచ్చరిస్తున్నాడు. జానకికి ఒక వెంప దుఃఖం
వస్తోంది. పేరోక వంక పుట్టింటికి వచ్చేశానుకదా
మరి పిల్లల గురించి బెంగ పడవక్కరలేదన్న
సంతృప్తి వుంది.

చంటిదాన్ని చంకలో ఎత్తుకుని మనవడిని నడి
పించుకుంటూ శేషమ్మగారు లోపల్నించి "ఏమే
జానకీ! ఒక ఉత్తరం(గామిస్తే పాలిగాడిని స్టేషనుకు
పంపిద్దునుకదా. ఏంపనే ఇది?" అంటూ లోపల్నించి
వచ్చింది. జానకికి తల్లిని చూడగానే ఏడుపు



మంజో,

నేను నిన్నెంతగా ప్రేమించానో చెప్ప శలవి గాదు కాని చంద్రునిలో మచ్చ మాదిరిగా నీ జీవితంలో ఇంత కుళ్ళు ఉందని నాకు తెలీదు. నిన్ననే నా స్నేహితుడు నీ గత జీవిత చరిత్రనంతా వినిపించాడు. రఘు నా బిడ్డ కాదు. ఆ విషయం నే నిదివరకే అనుమానించాను. కాని డాక్టర్ల మాటతో నమ్మాను. నే నెంతో పరువు ప్రతిష్ఠలతో బ్రతుకుతున్నవాడిని సుధాకర్ భార్య 'కులట' అంటే వింటూ నేను తిరుగలేను ఆ నిందతో నేను బ్రతుకలేను. అందుకే ఈ లోకమునుండి పోతున్నాను. ఇంక ఎక్కువ వ్రాయదల్చుకోలేదు.

సుధాకర్.

*　　*　　*

రెండో కాగితము పోలీసువారికి వ్రాసింది.

ఆనాటితో నా నూరేళ్ల జీవితము నిండిపోయింది. నా పరిస్థితి నాకే భయం వేసింది. ఏమి చెయ్యటానికీ కాలు కదలటంలేదు. సుధాకర్ అమాయకుడు. ఒకరు చేసిన పాపానికి ఇంకొకరు బలి

మా తల్లిదండ్రుల యింటికి వెళ్లటానికి నాకు ముఖం చెల్లలేదు మా అత్త మామలకు సుధాకర్ ఒక్కడే కొడుకు. వారికి తీరని బాధను కలిగించి వెళ్లిపోయారు. నేను కాకినాడలో అత్త, మామల దగ్గర మోడువారిన జీవితంతో రఘుని ప్రాణపదంగా చూచుకుంటూ కాలం గడుపుతున్నాను.

కాలగర్భంలో పదిహేడు సంవత్సరాలు జరిగిపోయాయి అంటే రఘు ఇరవై ఏళ్ళ వాడయ్యాడు. కాకినాడలో బి. యస్‌సి. చదువుతున్నాడు. ఒకనాడు 'రఘు ఉన్నాడండి' అని ఒక అమ్మాయి వచ్చింది.

"ఎవరమ్మా నీవు"

"రఘు క్లాసుమేట్‌నండి పేరు నిర్మల' అంది లేడని చెప్పగానే వెళ్ళిపోయింది.

ఆ సాయంత్రం రఘు నినిర్మలనుగూర్చి అడిగాను. రఘు మాట తడబడ్డాడు. "నీకెలా తెలుసు" అని అడిగాడు.

నేను ఆమె మనింటికి వచ్చిందని చెప్పాను.

రఘు ఇక దాచి లాభంలేదనుకున్నాడు. మెల్లగా 'అమ్మా! ఆ అమ్మాయి నా క్లాస్‌మేటు... నిర్మల... చాల మంచిది..... చాల బావుంది నీవు కూడ చూశావుకదూ . మేము మేము ప్రేమించుకున్నాము మెల్లగా చెప్పాడు. ప్రేమనంగానే నా కథ కళ్ళకు కట్టినట్లయింది . ..నిర్మల కూడ స్త్రీయే.. . నా కళ్ళ వెంబడి అశ్రువులు రాలాయి.

"ఏం! అమ్మా! ఏమిటి" ఆతృతగా అడిగాడు

అతన్ని కూర్చోబెట్టి నా కథంతా పూసగుచ్చినట్లు చెప్పాను. "ఎవడా తుచ్ఛుడు నీచుడు ... అమ్మా వాడెక్కడ ఉంటున్నాడు వెధవ ... వాడి పేరేమిటమ్మా... ఇప్పుడే వాడి పీక నులిమేస్తాను" కోపంతో అంటున్నాడు రఘు.

రఘుని శాంతింపజేయటానికి నా తల ప్రాణము తోకకు వచ్చింది.

రెండు రోజుల తరువాత రఘు బెజవాడలో తన స్నేహితులు ఉన్నారని వెళ్ళాడు. ఒక వారము రోజులకు వచ్చాడు... మాసిన గుడ్డలతో పీక్కుపోయిన ముఖంతో ..ఎంతో దిగులుగా విచారంతో. "అమ్మా యాభై రూపాయలుంటే ఇవ్వు. గుంటూరు వెళ్ళిరావాలి" అని రఘు ఒక యాభై రూపాయలు తీసుకుని వెళ్ళిపోయారు

ఆ తరువాత మూడు రోజులకు పేపరులో వచ్చింది. "రఘు అనే కుర్రాడు ధర్మరావు అనే వ్యక్తిని హత్య గావించాడు. పట్టుబడ్డాడు" అని.

ఇక జీవితంలో మిగిలిన ఆశ కూడ నశించి పోయింది. ప్రేమించిన ప్రియుడలాగయ్యాడు. కట్టుకున్న భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. కన్న కొడుకు హంతకుడుగా తయారయ్యాడు 'పగ' తీర్చు కొనేందుకుగాను.

గుంటూరులో కొన్ని రోజులు ఈ కేసు నడిచింది . .తరువాత హైకోర్టుకు పంపించారు. ఆ కేసులో ముద్దాయే రఘు.. మీ కుమారుడు .. ధర్మారావే ఫిజిక్సు లెక్చరర్ తమ్ముడు ...." అని మంజులత తన కథ ముగించింది.

నేనలాగే బ్రమ్మపడిపోయాను ఎంత విషాద గాథ దీనినంతటినీ ఈమె ఎలా భరించగలిగింది? ఎంత సహనము.....

జడ్జీగారు కళ్ళు అశ్రువులతో నిండపోయాయి. మెల్లగా రుమాలుతో తుడుచుకుంటున్నారు. గద్గద స్వరంతో "మంజులతా.... నన్ను క్షమించు నా వలన్లే నీకీ దశ పట్టింది .... ఆ నాడొక్క తప్పు చెయ్యబట్టేగదా ఈనాడీ దుర్గతి ..ఇంతకాలము నిన్నెంతగానో నిందించేవాడిని నా జీవితం నాశనం చేశావని . కాని నిజంగా నీజీవితమే నేను నాశనం చేశాను" అన్నారు "ఇప్పుడు విచారించి లాభం ఏముంది. ఇందులో తప్పు ఇద్దరిదీను...ఇద్దరికీ భాగం వుంది. ఇద్దరం భాగస్వాములం....అదంతా ఓ పీడకల" అని గంభీరంగా పలికింది.

*　　*　　*

ఆ రోజునుండి జడ్జీగారి మనోవ్యాధి ఎక్కువయినట్లుంది ఎప్పుడూ "రామం మంజులతకు నేనెంతో అన్యాయం చేశాను ఆమె జీవితం నా మూలంగా ..బుగ్గిపాలయింది .. దీనికి నాకేమీ శిక్ష లేదా మంజులతకు నేను న్యాయం చేకూర్చలేనా .. ఈ కేసు ఎలాగయినా తప్పుతుందా" అని వాగుతుండేవారు

ఆ రోజే కేసు విచారణ. ముద్దాయి సాక్షులు అంతా విచారించబడ్డారు. సాక్ష్యం ప్రకారం ముద్దాయి హంతకుడే .అందరూ మరణశిక్ష పడుతుందనుకుంటున్నారు

అందరూ జడ్జీగారి తీర్పుకొరకు వేచి ఉన్నారు "ముద్దాయి నిరపరాధి. పరిస్థితుల ప్రాబల్యంవలన ఈ హత్య గావించవలసి వచ్చింది." అని జడ్జీగారు నిర్ణయించారు

కోర్టులో కోతాహలము బయలుదేరింది.

ఆ మరుసటిరోజు నాకు కోర్టులో తెలిసిన విషయమేమంటే జడ్జీగారు రిజైన్ చేశారని.

ఆతురతతో జడ్జీగారింటికి వెళ్ళాను. నరసన్న ఒక కాగితం నాచేతికిచ్చాడు. జడ్జీగారు బయటకు వెళ్ళారంటూ.

రామం,

ప్రస్తుతానికి నాకు ఆప్తుడవు నీవే నా ఇల్లు నీపేర వ్రాశాను ఆస్తినంతా మంజులత—రఘులపేర వ్రాశాను నేను కోరేది అది వారికి క్షేమంగా అందజేయుమని అంతటితో నా పాపం పరిహారమవుతుంది. నేనూ ఋణ విముక్తుడనవుతాను ... నాకోసం ప్రయత్నం అనవసరం, అదంతా వృధా. నేనేమి చెయ్యదలచుకొన్నానో నాకే తెలీదు...ఇప్పటికి నేను విముక్తుడనయ్యాను

ప్రసాద్.

---

వేరే వుండచ్చు" అని లేచి విసురుగా చెయ్యి కడుక్కుని గదిలోకి వెళ్ళి బట్టలు వేసుకోనారంభించాడు సోమశేఖరంగారు తెల్లబోయారు తను ఇంతవరకూ మంచిగా చెప్పుకొస్తుంటే, ఇటువంటి పెడసరపు సమాధానం వస్తుందని వూహించలా. ఆ క్షణంలో కూతుర్ని తీసుకు వెళ్ళిపోదామనిపించింది కానీ అనుభవజ్ఞుడు కాబట్టి రామం కుర్రతనంచేత అలా అన్నాడని, తను వోపికపట్టి ఇంకా ప్రయత్నించాలనీ అనుకున్నాడు.

"ఒరేయ్ రామం పెద్దవాణ్ణి. నీ మంచికోసమే చెబుతున్నాను మిమ్మల్ని కనీ, పెంచి మీకోసం కష్టాలనుభవించి మీరు సుఖపడితే చూసి సంతోషించే వాళ్ళమేగాని పరాయివాళ్ళంకాదు నువ్వు నడుస్తున్న దోవ మంచిదికాదు. " లని సోమశేఖరంగా రు చెప్తూంటే వినిపించుకోకుండా రామం వెళ్ళి

# వాత్సల్యా పథం

(35వ పేజీ తరువాయి)

పోయాడు, బయటకు.

"ఎందుకు నాన్నా నా గురించి మీరు కూడా బాధ పడ్తారు? ఆ పిల్లల్నిద్దర్నీ తీసుకొని వెళ్ళిపొండి నా మొహాన్ని ఏం రాసుంటే అదే జరుగుతుంది" అంది జానకి.

సోమశేఖరంగారు కూతురివైపు చూశారు ఆయన హృదయం దహించుకుపోయినట్లయింది తను కని పెంచి ప్రేమతో లాలించిన బిడ్డ, పరాయిదై పోయి తనవల్ల తీర్చబడరాని కష్టంలోవుంది. ఆడపిల్లను కన్నందుకు ఇది శిక్ష కాబోలుననిపించింది ఒక్క నిట్టూర్పు విడిచి లేచారు.

రాత్రి మూడు గంటల దాకా తండ్రీ కూతురూ రామంకోసం ఎదురుచూసి చిన్న కునుకు తీసారు. రామం మర్నాడు ప్రొద్దున్న వచ్చాడు. కాలకృత్యాలు తీర్చుకొని బట్టలు వేసుకుంటూంటే జానకి కాఫీ తీసుకొచ్చి ఇచ్చింది. త్రాగేసి వెళ్ళిపోయాడు.

సోమశేఖరంగారు రామానికి సామంగా చెప్పి లాభంలేదని నిశ్చయించుకున్నారు. ఇంకొక నాలుగు రోజులుమాసి కూతుర్ని మనవల్నీ తీసుకువెళ్ళిపోదామనుకున్నాడు రామం వీలైనంతవరకూ తనను తప్పించుకు తిరుగుతున్నాడు

ఆ వూళ్లో కొంతమంది తెలిసిన వాళ్ళద్వారా రామం నడవడిక గురించి పూర్తి వివరాలు సేకరించార్, సోమశేఖరంగారు, కొందరు ఈ విష

యాలన్నీ రామం పై అధికార్లకు తెలియజెయ్యమనీ, వాళ్ళచేత రామానికి బుద్ధి చెప్పించి చూడమన్నారు అలా చేస్తే అభిమానంకొద్దీ వుద్యోగాన్నే వదిలిపెడ్తాడేమోనని సందేహించేరు సోమశేఖరంగారు.

తన మాట వినకపోవడం తప్పుదారిని నడవడం జీవితానుభవం లేకపోవడం ఈ మూడూ వున్న రామాన్ని ఎలా లొంగదియ్యాలో సోమశేఖరంగారికి బోధపడలేదు. ఇంకా తనేమైనా అంటే రామం ఈమాత్రం కూడా గౌరవం చూపించకపోవచ్చు.

రెండు రోజుల తరువాత ఒకనాటి మధ్యాహ్నం భోంచేసి సోమశేఖరంగారు పడక కుర్చీలో విశ్రమించారు జానకి భర్త రాడనుకొని భోంచేసి వంటింటి గడపపై తల పెట్టి నేలమీద నిద్రపోతోంది. పెరట్లో రఘూ, శ్యామలా ప్రక్కయింటి వాళ్ళ పిల్లలు నలుగురైదుగురితో కలిసి ఆడుకుంటున్నారు

రఘు చాలా చురుకైనవాడు. దుడుకువాడు కూడాను. వాడికి సినిమా పాటలన్నీ వచ్చును ఖరగ్‌పూర్‌లో వుండడంవల్ల హిందీ బాగా పట్టుబడింది. పిల్లల్నందర్నీ పోగుజేసి, తను హిందీ సినిమా యాక్టర్ల జానీవాకర్, రాజుకపూర్‌లలాగా నటనలు చేస్తూ పాటలు పాడేవాడు వాడు ఎవరైనా పెద్దవాళ్లేపనైనా చేస్తే వాళ్ళ వెనక్కాల అపనిచేసి వాళ్ళను వెక్కిరిస్తాడు. కొత్తగా వాడు ఎక్కడ చూసాడో ఒక చేత్తో సిగరెట్టు పట్టుకుని గుప్పు గుప్పుమని పీలుస్తూ, చంకలో బుడ్డి పెట్టుకొని జుట్టు మొహంమీదకిపడిపోతూంటే తూలుతూ నడుస్తూ తాగుబోతువాడిలాగా పిల్లలందరూ "షరాబీ షరాబీ" అంటుంటే వూగిపోతూ "మై మై షరాబీనహి తూ తూ—షరాబీహై" అంటూ 'ఏక్షన్' చెయ్యడం ఆరంభించాడు. చేతిలోని సిగరెట్టుకు బదులు పొడుగాటి వుల్లి పట్టుకొనేవాడు. చంకలో ఖాళీ సీసీ పెట్టేవాడు.

రామం అవాళ మధ్యాహ్నం డ్యూటీనుంచి బండిదిగి వచ్చాడు మంచి ఎండలో స్టేషన్‌నుంచి వచ్చాడు. కడుపులో బాగా ఆకలేస్తోంది జేబులో డబ్బేమీలేదు అంతకి నాల్గు రోజుల క్రితమే పేకాటలో చాలా పోయింది. ముందు గదిలో పడక కుర్చీలో వెనక్కి చేరబడి నిద్రిస్తున్న సోమశేఖరంగారు కన్పించారు లోపల వంటగది దగ్గర జానకి గాఢమైన నిద్రలో వుండడం చూశాడు పెరట్లోకి వెళ్ళాడు. అక్కడ అతనికి కన్పించిన దృశ్యం రఘు అవాళ ఆనాడెక్కడనుంచో సిగరెట్టు పీక సంపాదించి వెలిగించి దాన్ని పీలుస్తూ—పొగతో వూపిరాడక దగ్గుతూ తాగుబోతువాడిలా తూల్తూ నడుస్తున్నాడు. చుట్టూ జేరిన పిల్లలంలా నవుతున్నారు. శ్యామల కూడా అక్కడే వుంది

రామానికి ఈ దృశ్యం చూడగానే విపరీతమైన కోపం వచ్చింది. గబగబావెళ్ళి రఘును బాదడం మొదలెట్టాడు. పిల్లలంతా పారిపోయారు రఘూ రామం కొట్టే దెబ్బలు భరించలేక "అమ్మో" "అమ్మో" అని కేక లేస్తున్నాడు సోమశేఖరంగారి కేకలు విని పెరట్లోకి పరిగెత్తారు అంతకు ముందే జానకి పరిగెత్తి వెళ్ళి రఘూని, శ్యామలని కౌగలించుకొని "కొట్టకండి" అని బ్రతిమిలాడుతోంది రామం జానకిని తోసేసి రఘూని కొట్టబోతుంటే సోమశేఖరంగా రతని చెయ్యి పట్టుకున్నారు

"ఏమిట్రా ఇది పిల్లవాడిని చంపేశ్తావా? ఏంచెశాడు వాడు?"

"ఏంచేశాడా? వేలెడున్నాడో లేడో వెధవ సిగరెట్టు తాగుతున్నాడు. తాగుబోతులా వేషాలు వేస్తున్నాడు. వీణ్ని ఏం చేసినా పాపం లేదు"

"చంటి పిల్లాడికేం తెలుసురా? ఎవరో ఆపని చెయ్యడంచూసి తనూ, తెలియక అదే పని చేశాడు ముందు లోపలికిరా. జనకీ, పిల్లల్ని లోపలికి తీసుకురా" అని రామాన్ని లోపలికి తీసుకువెళ్ళారు

రామం కాళ్ళూ చేతులు కడుక్కొని, జానకి వడ్డించగా భోంచేశాడు. భోంచేసి మాట్లాడకుండా బయటికి వెళ్ళిపోయాడు ఆ సాయంకాలమల్లా వూరంతా తిరుగుతూనే వున్నాడు ఏపనీ చెయ్య బుద్ధి పుట్టలేదు ఆఖరికి పేకాటకి కూడా వెళ్ళాలనిపించలేదు మనస్సులో అనేక ఆలోచనలు పరిగెత్తసాగాయి

ఒక్కొక్క సంఘటన మనిషిని బాగా కదర్చివేస్తుంది. రామం ఇన్నాళ్ళూ తన భార్యా బిడ్డల గురించి ఎప్పుడూ ఆలోచించనేలేదు. ఎంతసేపూ తన గురించే ఆలోచించుకునేవాడు. ఈనాడు అతని మనస్సంతా మొట్ట మొదటిసారి రఘు ఆక్రమించాడు రఘు గురించి తను ఎప్పుడూ వుదాసీనంగానే వున్నాడు. బహుశా తనకు తెలియకుండానే తన మనస్సులో రఘూమీద ప్రేమా, ఆందోళనా దాగి వున్నాయేమో! ప్రతీ తండ్రికీ తన బిడ్డ గురించి ఆశలూ, ఆదర్శాలూ వుంటాయి కాబోలు! తనకన్నా మంచివాళ్ళూ, విజ్ఞానవంతులూ, ఆదర్శజీవులూ కావాలి తన బిడ్డలు అని ప్రతి తండ్రీ వాంఛిస్తాడేమో! బిడ్డల్ని ప్రేమించడంలోనూ, వాళ్ళ మంచి కోరడంలోనూ మానవుడికి ఏదో ఆనందంవుంది. రఘు తను కన్నకొడుకు వాడొక దగుల్బాజీ, ముష్టి వెధవ, బికారీ, రౌడీ అయితే బాధపడేదెవరు? తను! బహుశా అందుకు కారకుడు కూడా తానే అవుతాడు తాను ఏనాడూ వాళ్ళ సంగతి పట్టించుకోలేదు వాళ్ళు తనను వదలి వెళ్ళిపోతే చాలుననిపించింది. వాళ్ళ యెడల తన కొక బాధ్యతుందనీ, అది నెరవేర్చకపోతే వాళ్ళూ తనూ కూడా నాశనం అయిపోతామనీ తోచలేదు.

రామానికి మామయ్య మాటలు జ్ఞాపకమొచ్చాయ్ "ఒరేయ్ బాధ్యత అనేది అప్పు లాంటిది. ఇవాళ దాన్ని తీర్చకపోతే రేపు వడ్డీతోసహా ఇంకా భారమవుతుంది కొన్నాళ్ళకి పూర్తిగా పెరిగిపోయి తీర్చడం నీకలవికాకుండా అయిపోయి నిన్ను పాతాళానికి తొక్కేస్తుంది" అన్నాడు మామయ్య. తను పిల్లల గురించి శ్రద్ధ తీసుకోకపోతే తనకి మల్లే ఇంకెవరు శ్రద్ధ తీసుకుంటారు? నిజమే! జానకిఅంటే తన కిష్టంలేదు. అది తన కర్మ. తన దురదృష్టంకోసం పిల్లల్ని నిరపరాధుల్ని దండించడం అనవసరం.

తనెప్పుడో ఒకసారి చదివిన వ్యాసం జ్ఞాపకమొచ్చింది రామానికి అందులో నేరస్థులైన పిల్లలు సాధారణంగా విచ్ఛిన్న కుటుంబాలలోంచే వస్తారనీ, 'జీనియస్' లనదగిన పిల్లలు మంచి కుటుంబ వాతావరణంలోంచి వస్తారనీ వుంది. రామానికి రఘూ బాగుపడాలనీ, వాడి అభివృద్ధికోసం శ్యామల సుఖంకోసం తనెన్ని కష్టాలైనా భరించాలనీ అనిపించింది త్యాగంలోవున్న ఆనందం వూహ ద్వారా రామానికి తోచింది.

తిరిగి తిరిగి రాత్రి పది గంటలకు ఇంటికి చేరుకున్నాడు రామం ఇంట్లో అంతా మేలుకొనేవున్నారు. రఘూ పక్కమీదన్పృహ లేకుండా పడుకున్నాడు. జానకీ, సోమశేఖరంగారూ పక్క దగ్గర కూర్చున్నారు రఘు మూలుగుతున్నాడు.

రామం ఖంగారుగా జానకిని "ఏం జరిగింది?" అని అడిగాడు.

రఘుకి సాయంకాలంనుంచి విపరీతమైన జ్వరం వచ్చిందనీ, అప్పటినుంచి అలాగే మూలుగుతూ పడుకున్నాడని జానకి చెప్పింది.

రామం రఘుని "రఘూ" అని పలకరించాడు. వాడు కళ్ళు విప్పి తండ్రి వైపు చూసి భయంగా మొహం పెట్టాడు "నేనేరా. ఫరవాలేదు ఇదిగో నీకోసం మంచి మిఠాయి తెచ్చాను చూడు" అని జేబులోంచి ఒక పొట్లంతీసి రఘుకిచ్చాడు. రఘూ పొట్లం తీసుకొని తల్లివేపు చూశాడు. రామం ప్రవర్తన జానకి కూడా అర్థం కాలేదు రామం గొంతుకలోఇలాటి మార్దవం ఆమె ఏనాడూ చూసి వుండలేదు. కొడుకుని మిఠాయి తినమంది.

రఘూ భయపడడంచూసి రామం వాణ్ణి తన చేతుల్లోకి తీసుకొని "భయంలేదురా నాన్నా. ఇంక నిన్నెప్పుడూ కొట్టనులే" అన్నాడు వణుకుతున్న కంఠంతో జానకి వైపు చూసి. "జానకి ఇలా రా. రఘూ మంచివాడుకదూ! ఇంకెప్పుడూ అలాటి పని చెయ్యడుకదూ! రేపు వాడికి మంచి బట్టలు కుట్టిద్దాం చక్కని జోళ్ళు కొంటాను. వాడు ఎంతో బుద్ధిగా చదువుకుంటాడుకదు జానకీ . .." అంటూంటే ముందు గదిలోంచి బయటవరండాలోకివచ్చిన సోమశేఖరంగారుఆకాశంలోని నక్షత్రాలకేసి చూస్తూ "రామచంద్రప్రభో ఇప్పటికి నామీద దయ గలిగిందా!" అనుకున్నారు. ★

ఒక పెదమనిషి, విందు తర్వాత, ఆ విందు ఎంత బావుందో చాలాసేపు మాటాడుతూ "మరింకొక్క గ్లాసు మంచినీళ్ళు తాగితే నేను మాటాడే స్థితిలోకూడా వుండే వాణ్ణికాను" అంటున్నాడు... త్వరగా! త్వరగా ఆ పెద్దమనిషికో చెంబుతో మంచినీళ్ళివ్వండి" అన్నదో గొంతు.

శ్రీమతి ఆర్. కె. ప్రేమవతి
(యాళ్ళూరు)